

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 100 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 09-04-2026 | పేజీలు :12 | వెల :03/-


శ్రీలంక క్రికెటర్ల ఫిట్‌నెస్ కష్టాలు








# గెలుస్తామో లేదో తెలియకపోయినా రాజకీయాల్లోకి వచ్చా -పవన్ కల్యాణ్




విశాఖ: ఆంధ్ర యూనివర్శిటీ విద్యార్థులకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఏయూ మెగా కల్చరల్ ఫెస్ట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొనడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి గొప్ప చరిత్ర ఉందని.. భారతీయ వారసత్వ సంపదకు మంచి ఉదాహరణ అని ఆయన ప్రశంసించారు. ఇక్కడ విద్యనభ్యసించినవారు ఉన్నత శిఖరాలను అధిరోహించారని పవన్ కొనియాడారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..'ఏయూ లోగో ఎంతో బాగుంది.. ఎంతో అర్థం ఉంది. ఏయూ నిరంతరం ప్రకాశిస్తూ నిలవాలి. విద్యార్థులు ఉన్న ఫంక్షన్‌లో మాట్లాడడం అంటే నాకు పెద్ద సాహసం. ఇది అరాచక ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం కంటే పెద్ద సాహసమే. యువత వద్ద నేను తెలివితేటలు వాడను.. మనస్సును మాత్రమే వాడతాను. యూనివర్శిటీలో చదువుకునే అవకాశం నాకు రాలేదు. కానీ మిమ్మల్ని కలిసే అవకాశం దేవుడిచ్చాడు. రాష్ట్ర పునర్నిర్మాణంలో యువత భాగస్వామి కావాలి. మార్పు తీసుకువచ్చేది యువత మాత్రమే. ఈ విశ్వవిద్యాలయంలో చదువుకున్న మహనీయులకు సుమాంజలులు. మీరు కొట్టిన చప్పట్లు ఆ మహనీయుల పాదాల చెంత వదిలేస్తా. ప్రపంచాన్ని మార్చగల అతిశక్తివంతమైన ఆయుధం విద్య. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం శక్తివంతమైన దేశంగా నిలిచింది. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అన్ని రంగాల్లో ముందుకెళ్తోంది. విద్యార్థులు బలమైన కలలు కనాలి.. నా ఆఖరి శ్వాస వరకూ భావితరాల కోసం పని చేస్తా. సమాజంలో అందరూ భయంలో కూరుకుపోయి ఉంటే నేను నిలబడ్డా. నాకు నచ్చిన విశాఖ నుంచి పోరాటం చేశా. నేను ఓటమికి సిద్ధపడి రాజకీయాల్లోకి వచ్చా. నేను నలిగిపోయి, దెబ్బతిని మాట్లాడుతున్నా. గెలుస్తామో లేదో తెలియకపోయినా... అన్నిటికీ సిద్ధపడే రాజకీయాలకు వచ్చా. మీకు ఎవరు నచ్చకపోయిన తీసిపడేయవచ్చు.. చివరకి పవన్ కల్యాణ్ అయినా. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటే సరిపోదు.. మీలో శక్తిని తెలుసుకోండి. విద్యార్థుల్లో ఎంత శక్తి ఉంటుందో చాలామందికి తెలియదు. ప్రతి ఒక్కరూ బలమైన ఆలోచన కలిగి ఉండాలి. తల్లిదండ్రులు, దేశం గర్వపడేలా యువత ఉండాలి. బాధ్యత గల పౌరులుగా ఎదగాలని.. అద్భుత విజయాలు సాధించాలని కోరుకుంటున్నా' అని అన్నారు. అనంతరం మెగా కల్చరల్ పెస్ట్‌లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అందజేశారు.

## సీఎం సార్.. ఇవిగో

**నేడు చంద్రబాబునాయుడితో ఎమ్మెల్యేల భేటీ**

**విజయనగరం, ఏప్రిల్ 8**



జిల్లా అభివృద్ధికి సంబంధించి బుధవారం కీలక అడుగు పడే అవకాశం ఉంది. సీఎం చంద్రబాబు జిల్లా ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. ఈ మేరకు సీఎంవో నుంచి ఎమ్మెల్యేలకు ఇప్పటికే సమాచారం అందింది. వారు మంగళవారం అమరావతికి బయలుదేరి వెళ్లారు. అయితే ప్రతి నియోజకవర్గం నుంచి ప్రత్యేక ఆర్థిక భారం లేని మూడు సమస్యలు, నిధులతో ముడిపడిన మూడింటిపై సమగ్ర సమాచారంతో రావాలని సీఎంవో అధికారులు సూచించారు. ఆ మేరకు ఎమ్మెల్యేలు అపరిష్కృతంగా ఉన్న సమస్యలను గుర్తించారు. వాటిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నారు. -గజపతినగరం నియోజకవర్గానికి సంబంధించి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక ప్రతిపాదనలు చేయనున్నారు. దత్తిరాజేరు మండలం దత్తిలో రూ. 27.50 కోట్లతో సారవగెడ్డ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని కోరనున్నారు. నియోజకవర్గంలో 27,420 ఇళ్లకు నీటి కుళాయిలకు సంబంధించి రూ. 455. 84 కోట్లు, గంట్యాడ మండలం గింజేరు సమీపంలోని డొంకలగెడ్డ వద్ద రూ. 82.66 కోట్లతో ఎత్తిపోతల పథకం నిర్మించాలని కోరనున్నారు.

## జగన్ హయాంలో వ్యవసాయానికి తీరని నష్టం: అచ్చెన్నాయుడు



పశ్చిమగోదావరి జిల్లా , ఏప్రిల్ 8

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో వ్యవసాయానికి తీరని నష్టం జరిగిందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లలో గోదావరి జిల్లాల్లో కాలువలో కనీసం మట్టి కూడా ఎందుకు తీయలేదని ప్రశ్నించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో వ్యవసాయానికి తీరని నష్టం జరిగిందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లలో గోదావరి జిల్లాల్లో కాలువలో కనీసం మట్టి కూడా ఎందుకు తీయలేదని ప్రశ్నించారు. పశ్చిమగోదావరి జిల్లాలో అచ్చెన్నాయుడు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

## బెంగాల్ ఎన్నికలు -మమతా బెనర్జీ నామినేషన్



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్ నుంచి టీఎంసీ అభ్యర్థిగా బుధవారంనాడు నామినేషన్ వేశారు. పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు ఆమె వెంట హాజరయ్యారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని తన నివాసం నుంచి అలీపోర్ సర్వే బిల్టింగ్ వరకూ మమతాబెనర్జీ రోడ్‌షో నిర్వహించారు. ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున ఈ రోడ్‌షోలో పాల్గొన్నారు. రోడ్డుకు ఇరువైపులా నిలబడిన ప్రజలకు అభివాదం చేస్తూ ఆమె ముందుకు కదిలారు.నామినేషన్ పత్రాల సమర్పణ అనంతరం మమతా బెనర్జీ మాట్లాడుతూ, తాను పుట్టింది, పెరిగింది భవానీపూర్‌లోనేనని, తన జీవితంలో ప్రతీదీ ఇక్కడి నుంచే ప్రారంభమైందని చెప్పారు. భవనాపూర్‌లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు టీఎంసీకి ఓటు వేయాలని కోరారు.

## అమరావతిలో రూ.2,534 కోట్లతో కేంద్రం భారీ నిర్మాణాలు



**న్యూఢిల్లీ/అమరావతి, ఏప్రిల్ 8: ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.2,534 కోట్లతో అమరావతిలో కేంద్రం భారీ నిర్మాణాలను చేపట్టనుంది. అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం కోసం రూ.1,299.08 కోట్లు, నివాస సముదాయాల ఏర్పాటు కోసం రూ.1,234.91 కోట్లతో కూడిన పీఐబీ మెమోరాండం సిద్ధమైంది. ఈ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగాలంటే కేబినెట్ సెక్రటేరియట్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఫైల్‌కు క్లియరెన్స్ రావాల్సి ఉంది.అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ వెలువడిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఏపీ అధికారులు ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్‌కు సమర్పించారు. వచ్చే కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు అనుమతి లభించే అవకాశం ఉంది. ప్రాజెక్టు తదుపరి అనుమతులకు కీలకమైన కేబినెట్ సెక్రటేరియట్ క్లియరెన్స్ మాత్రమే పెండింగ్ ఉంది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఫైల్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆమోదం తెలిపారు.అమరావతిలో కేంద్ర నిర్మాణాల కోసం మొత్తం 22.53 ఎకరాల భూమిని కేటాయించారు. సీపీడబ్ల్యూడీ కోసం 22.53 ఎకరాల భూమిని ఏపీ ప్రభుత్వం ఆఫర్ చేసింది. 5.53 ఎకరాలు సెక్రటేరియట్ నిర్మాణానికి, 17 ఎకరాలు నివాస సముదాయాల ఏర్పాటుకు కేటాయించారు.**

## ఇరాన్ ప్రాధేయపడిం ఫ్యూరీ సక్సెస్



ఇరాన్‌పై చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' విజయవంతమైందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రకటించారు. కాల్పుల విరమణకు ఇరాన్ ప్రాథేయపడటంతో ట్రంప్ దయ చూపించారని చెప్పారు. ఇరాన్ ప్రాధేయపడింది.. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ సక్సెస్: అమెరికా రక్షణ మంత్రి వాషింగ్టన్: ఇరాన్‌పై చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' విజయవంతమైందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రకటించారు.

# రోడ్డు పనులను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ డిఇ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 8 :



రోడ్ల నాణ్యత విభాగం (క్వాలిటీ కంట్రోల్) డి ఈ పిట్టం సుధాకర్ రెడ్డి బుధవారం బండి ఆత్మకూరు మండలంలో పర్యటించారు. బండి ఆత్మకూరు నుండి కాకనూరు వరకు వేసిన సిమెంటు రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణానికి 45 లక్షల రూపాయలు మంజూరు కాగా నెల రోజుల క్రితమే ఈ రోడ్డు నిర్మాణం పూర్తయింది. బండి ఆత్మకూరులో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద పది లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డును నిర్మించడం జరిగింది. ఈ రోడ్డు నాణ్యత పనులను కూడా క్వాలిటీ కంట్రోల్ బృందం పరిశీలించింది. రోడ్డు పనులలో నాణ్యతను గుర్తించేందుకుగాను అక్కడక్కడ ఆధునిక యంత్రం ద్వారా శాంపిల్స్ ను తీసుకున్నారు. ఈ శాంపిల్స్ ను పరిశోధన కేంద్రానికి పంపించడం జరుగుతుందని, ఇందులో సిమెంటు, కంకర ఏ మేరకు వాడారో అన్న విషయాలను గుర్తించేందుకు శాంపిల్స్ ను సేకరించడం జరిగిందని డిఇ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటరాముడు, సచివాల ఇంజనీర్ చైతన్య సిబ్బందితోపాటు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి,సిద్దయ్య తదితరులు ఉన్నారు.

# పేద విద్యార్థులకు అందని నవోదయ విద్యాలయాల సీట్లు

**కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ పాఠశాలలు హాజరు శాతం**

**ఫేక్‌ల గందరగోళం ప్రభుత్వ ఉపాధ్యాయుడి మాయాజాలం**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 8



కర్నూలు జిల్లాలోని నవోదయ విద్యాలయాల సీట్లు లేదా పేద ,బడుగు ,బలహీన వర్గాల విద్యార్థులకు అందట్లేదని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య, భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (ఖూఖీ×) ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థి సంఘం నాయకులు శేఖర్ నాయుడు, ఉదయ్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ కోచింగ్ సెంటర్లకు సంబంధించిన నియమ నిబంధనలను స్పష్టంగా విద్యాశాఖ వెల్లడించిన నిబంధనలను ఖాతరు చేయకుండా పట్టణంలోని విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్ యాజమాన్యం వ్యవహరిస్తున్నారు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు హాజరు శాతం, తల్లికి వందనం వంటి పథకాలకు విద్యార్థులను అర్హులుగా చేస్తూ తప్పుడు హాజరు శాతాలను నమోదు చేస్తూ విద్యాశాఖ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు, పాఠశాలలో ఉండాల్సిన విద్యార్థులు నవోదయ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు బోగస్ హాజరు శాతం వేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల పై విచారణ జరిపి తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని ఫేక్ ౧.జ లను కొన్ని ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులకు ఇప్పించి నవోదయ ప్రవేశాలకు విద్యార్థులను చేరుస్తున్న ఈ ఫేక్ ౧.జ ల పై విద్యాశాఖ అధికారులు విచారణ నిర్వహించకపోవడం సిగ్గుచేటని నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఇన్విజిలేటర్లుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్ యాజమాన్యం వారి విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయులకు పెద్ద ఎత్తున ముడుపులు చెల్లించి ఉండటం దీనికి సాక్షాత్తు నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ అండదండలో ఉండటం శోచనీయమని తక్షణమే విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్ ను సీజ్ చేయాలని ఈ కోచింగ్ సెంటర్ కు పరోక్షంగా సహకరిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడి ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఉపాధ్యాయుడి ఆస్తులపై సిబిఐ విచారణ నిర్వహించాలని అక్రమ సంపాదనను ప్రభుత్వం జప్తు చేయాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు సందీప్ ,జాన్, రవి, సాగర్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లిచ్చి పంటలు కాపాడాలి

మెదక్, ఏప్రిల్ 8 పల్లె వెలుగు



ఘనపూర్ ఆనకట్టకు ప్రభుత్వం వెంటనే సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మెదక్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు ఆమె వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం సింగూరు ప్రాజెక్టు నుంచి 0.3 టీఎంసీల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాసంగిలో రైతులు ఘనపూర్ ఆనకట్ట కింద వేల ఎకరాల్లో వరి, ఇతర పంటలు సాగుచేశారన్నారు. ఘనపూర్ ప్రాజెక్టులో నీటి నిల్వ లేక రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన ప్రాజెక్టు డైరెక్టర్






బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 8 :

జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ బుధవారం బండి ఆత్మకూరు మండలంలో పర్యటించారు. ముందుగా ఏ కోడూరు గ్రామాన్ని సందర్శించి అక్కడ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఉపాధి కూలీలతో కాసేపు ముచ్చటించారు. ఉపాధి కూలీలు పనులు చేసిన మేరకు వేతనాలు వస్తున్నాయా లేదా అంటూ వారిని ప్రశ్నించారు. ఒక్కొక్క ఉపాధి కూలీకి ఎంత వస్తుంది అన్న విషయాన్ని కూడా ఆయన విచారించారు. ఒక్కొక్క కూలికి 295 రూపాయలు మొదలుకొని 360 రూపాయల దాకా వస్తూ ఉందని పలువురు ఉపాధి కూలీలు ప్రాజెక్టు డైరెక్టర్ కు వివరించారు. కూలీలకు సంబంధించి రెండు ఫోటోలు అప్లోడ్ అవుతూనే పేమెంట్ వస్తుందన్న విషయాన్ని ఉపాధి కూలీలు గుర్తించాలని ఆయన సూచించారు. గ్రామాలలో అందరికీ ఉపాధి హామీ ద్వారా పనులు కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వెంగల్ రెడ్డి పేట గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పనులను కూడా ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ పరిశీలించారు. ఎన్.ఎం.ఎస్ నందు ఎవరు హాజరు పంపుతున్నారు, పని గంటలను గురించి ఇక్కడ కూడా ఉపాధి శ్రామికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వసుధా రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు ఇసి హాజరు అయ్యారు. అనంతరం అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వసుధారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

# 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్‌ను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





**నంద్యాలలో 1.86 లక్షల సమాధాన పత్రాల మూల్యాంకనం.**

**భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ కీలక సూచనలు.**

**మార్కుల కేటాయింపులో అత్యంత జాగ్రత్త అవసరం: కలెక్టర్ ఆదేశాలు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలోని ఎస్‌డీఆర్ స్కూల్‌లో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వాల్యుయేషన్ కేంద్రంలో జరుగుతున్న పనితీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ జిల్లాల నుండి మొత్తం 1,86,489 మంది విద్యార్థుల సమాధాన పత్రాలు నంద్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని డీఈఓ జనార్దన్ రెడ్డి కలెక్టర్‌కు నివేదించారు. ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియ కొనసాగనుందన్నారు. ఈ వాల్యుయేషన్ కార్యక్రమంలో 76 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 440 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 220 మంది స్పెషల్ అసిస్టెంట్లు పాల్గొంటూ, మొత్తం 14 గదుల్లో సమాధాన పత్రాల మూల్యాంకనం జరుగుతోందని డీఈఓ వివరించారు.సమాధాన పత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మాత్రమే కాకుండా స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాల వద్ద కూడా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, కేంద్రాల్లో త్రాగునీరు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయా లేదా అన్న విషయాలను జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమాధాన పత్రాల మూల్యాంకనంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, కొట్టివేతలు లేకుండా అత్యంత జాగ్రత్తగా మార్కులు కేటాయించాలని ఎగ్జామినర్లకు కలెక్టర్ స్పష్టం చేశారు.

# మిడుతూరు మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణనీయ







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

మిడుతూరు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆకస్మికముగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రీ-సర్వే ప్రక్రియపై సమీక్ష నిర్వహిస్తూ, ఫేజ్-3 కింద ఎన్ని గ్రామాలు, ఫేజ్-4 కింద ఎన్ని గ్రామాల్లో రీ-సర్వే పూర్తయిందో సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని పరిశీలించి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచిస్తూ కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రతను పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# నూనెపల్లె మార్కెట్ యార్డ్ భూమిని టిడిపి జిల్లా కార్యాలయానికి చవకగా కేటాయించడాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోము. ఎస్ డి పి ఐ హెచ్చరిక





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల నూనెపల్లి మార్కెట్ యార్డ్‌కు సంబంధించిన విలువైన 2 ఎకరాల భూమిని తెలుగు దేశం పార్టీ (టీడీపీ) కార్యాలయాల కోసం 33 సంవత్సరాల పాటు కేవలం ₹2000 లీజుకు ఇవ్వడాన్ని సోషల్ డెమోక్రాటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ డి పి ఐ) నంద్యాల జిల్లా, అసెంబ్లీ నాయకులు తీవ్రంగా ఖండించారు. నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడాల్సిన మార్కెట్ యార్డ్ భూమిని రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి తక్కువ ధరకు కేటాయించడం పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ వనరుల దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణ అని విమర్శించారు. ఆఫీస్ కార్యాలయానికి అవసరమైతే టిడిపి నాయకుల యొక్క సొంత భూములు ఇచ్చుకోవాలని తెలిపారు. నంద్యాల అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మక్బూల్ హుస్సేన్ మాట్లాడుతూ ఇలాంటి నిర్ణయాలు పారదర్శకత లేకుండా తీసుకోవడం వెనుక ఉన్న ఉద్దేశ్యాలను ప్రభుత్వం వెంటనే ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులపై విచారణ జరిపి, ఈ లీజును వెంటనే రద్దు చేయాలని కోరారు. ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మజీద్ ఖాన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ భూమి రైతులు మరియు వ్యాపారుల ప్రయోజనాల కోసం వినియోగించాల్సినది కాని, ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా ఇవ్వడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని వారు అభిప్రాయపడ్డారు. ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ కమిటీ సభ్యులు కరిముల్లా మాట్లాడుతూ..ఈ లీజు ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసి, భూమిని తిరిగి మార్కెట్ యార్డ్ అవసరాలకు వినియోగించాల్సిందిగా ఎస్ డి పి ఐ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే, ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా నాయకులు ˇలాం,కరిముల్లా,సుల్తాన్,ఇస్మాయిల్,అసెంబ్లీ నాయకులు నూరుల్లా,రిద్వాన్ ఆలం అక్తర్ హుస్సేన్,అలీ,హనీఫ్ అయ్యలూరు కానాల గ్రామపంచాయతీ నాయకులు ఉమర్,సద్దాం,ఆన్సర్ మరియు వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరుగులు తీస్తున్న స్పెషలాఫీసర్ పురుషోత్తం






**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 8:**

విధి నిర్వహణలో చిత్తశుద్ధికి నిలువెత్తు నిదర్శనం స్పెషలాఫీసర్ అన్నం పురుషోత్తం. ప్రభుత్వం నుండి స్పెషల్ ఆఫీసర్ గా నియామకపు ఆదేశాలు వచ్చింది తడువుగా గ్రామాల వైపు పరుగులు తీస్తూ సచివాలయ సిబ్బందిని చైతన్య పరుస్తున్నారు. బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తున్న అన్నం పురుషోత్తమును లింగాపురం నారాయణపురం చిన్నదేవలాపురం గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ గా నియమిస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలు జారీ అయిన తక్షణమే పంచాయతీలపై ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం లింగాపురం గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ పశువులకు సంబంధించిన తొట్టె పైపులైను శిథిలం కావడంతో, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ ఖాజా హుస్సేన్ ను పిలిపించి మరమ్మతులు చేయించే పనులకు పూనుకున్నారు. గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని స్పెషల్ ఆఫీసర్ పరిశీలించారు. భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించారు. వేసవి కావడంతో గ్రామాలలో త్రాగునీటి సమస్య ఏర్పడే పరిస్థితులు ఉంటాయని ఈ విషయంపై శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకుకు సంబంధించిన విద్యుత్ మోటార్లు రిపేరీ కి వస్తే వాటిని వెంటనే మరమ్మతు చేయించాలని పేర్కొన్నారు. అనంతరం నారాయణపురం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ప్రోక్కు లైనర్ ద్వారా చేపడుతున్న శానిటేషన్ పనులను ఆయన పరిశీలించారు. గ్రామాలలో ఏదైనా సమస్యలు ఏర్పడినప్పుడు తన దృష్టికీ తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం సచివాలయం సిబ్బందికి సూచించారు. స్పెషల్ ఆఫీసర్ల అలసత్వం బండి ఆత్మకూరు మండలంలో పలు గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం జరిగి ఐదు రోజులు అవుతున్నప్పటికీ అధికారులు గ్రామాల వైపు దృష్టి సారించడం లేదు. మండల స్థాయిలో పనిచేస్తున్న ఎంపీడీవో తాసిల్దార్, పశు వైద్య అధికారులతో పాటు డిప్యూటీ ఎంపీడీవోలను గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించారు. మండలంలో ఒక స్పెషల్ ఆఫీసర్ మినహా మరే అధికారి గ్రామాలపై దృష్టి సారించడం లేదు గ్రామాలలో శానిటేషన్, నీటి ఎద్దడి, విద్యుత్ మోటార్ల మరమ్మతులతో పాటు గ్రామ సమస్యలపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది. ఏ కోడూరు, సంత జుటూరు తదితర గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తుతూ ఉందని ఫిర్యాదులు అందుతూ ఉన్నాయి. ఈర్నపాడు, కడమల కాలువ గ్రామపంచాయతీలలో ఐదు నెలలుగా కార్యదర్శులు లేక అభివృద్ధి కుంటు పడింది. ఈ రెండు గ్రామాలలో ఏర్పడిన సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# జల ధారపైమండల స్థాయి అధికారులతో ఎంపీడీవో సమావేశం

**దొర్నిపాడు ఏప్రిల్ 8 పల్లె వెలుగు న్యూస్**

మండల కేంద్రమైన(దొర్నిపాడుఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం కలెక్టర్ ఆదేశాల మేరకుఎంపీడీవో సావిత్రి అధ్యక్షతన జలధారపై మండల స్థాయి కమిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జలధార జల హారతి, నీటి భద్రత, సాగునీటి సంఘాలతోసమావేశం ఏర్పాటు చేశామన్నారు, నీటి కరువును నివారించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు, జలమట్టం పెంపునకు సమగ్ర చర్యలో భాగంగా వాగులు,



వంకలు చెరువులు, కుంటల, పునరుద్ధరణతో జల సంరక్షణ కు ప్రాధాన్యత ఉంటుందన్నారు జలధార జల హారతి పనులను వేగంతం చేయడంలో భాగంగా కాలువల్లో ఉన్న పూడికలు ఉపాధి కూలీల ద్వారా తొలగించి కుంటలకు నీరు సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, నీటి నిల్వలతో బంజరు భూములు, బీడు భూములను సాగు భూములుగా చేసేందుకు వీలుంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్ర, ఈవోపీఆర్డి శివప్రసాద్ ఏపీవో అనీఫా,,ఉపాధి సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు కేసీ అధికారులు అసిస్టెంట్ ఇంజనీర్లు పశువర్ధక శాఖ తదితరమండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

**బద్వేల్ డివిజనల్ అభివృద్ధి అధికారి వెంకట శేషయ్య**

**పోరుమామిళ్ల : ఏప్రిల్ 8 (పల్లె వెలుగు)**



పోరుమామిళ్ల పంచాయతీలో పారిశుధ్యం మెరుగుకు సిబ్బంది అధికారులు సమిష్టిగా కష్టపడాలని బద్వేల్ డివిజనల్ అభివృద్ధి అధికారి వెంకట శేషయ్య పేర్కొన్నారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయం పరిధిలోని శ్రీ శక్తి భవన్లో పోరుమామిళ్ల పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో నిధులను పారదర్శకంగా ఖర్చు చేయడంతో పాటు తాగునీరు పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తమకు కేటాయించిన ప్రాంతాల్లో పారిశుద్ధ్యం విధుల్లో తప్పక పాల్గొనాలని చెప్పారు. సచివాలయ పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వీరిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పనిచేయని వారికి జీతాలు నిలిపివేయాలని ఆదేశించారు. ప్రతిరోజు నిరంతర పర్యవేక్షణ చేస్తూ పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. క్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో, పోరుమామిళ్ల పిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓ మనిషి నటన మానుకో -నిజాయితీని ఏలుకో



**పల్లె వెలుగు:**

స్వేచ్ఛగా పుట్టిన మనిషి సంకెళ్లలో బిగించబడి
తమ జీవితాన్ని గడుపుతున్నాడు.మనిషి గుర్తింపు కొరకు
ఆశ పడతాడు సంపద కొరకు పోటీ
పడతాడు.అధికారం కోసం ఆరాట పడతాడు.మోసం కుట్రలతో
ఇతరుల మెప్పుకోసం నటిస్తున్నాడు.నయా వంచనకు
గురౌవుతున్నాడు.ఆత్మవంచనకు పాల్పడి ఆందోళనకు గురై
అనారోగ్యం అశాంతి అభద్రత విష వలయంలో
చిక్కుకొని జీవితాన్ని నరకప్రాయం చేసుకుంటున్నాడు.ఓ మనిషి
ఇతరుల మెప్పుకోసం నటించకు నీ బతుకుకు నీవే కర్త కర్మ క్రియ
పర నింద మానుకో పరుల హితం నీ అభిమతమైతే
సంతృప్తి సంతోషం సంపదై వర్ధిల్లుతుంది.ఓ మనిషి మోసపు
ముసుగులు తీసేసి నిజాయితీగా బతికితేనే
ఆత్మవిశ్వాసం కలుగుతుంది నమ్మకం నిలబడుతుంది.నాణ్యమైన
జీవితం చేకూరుతుంది.మెప్పు కోసం నటించకు నీవ్యక్తిత్వాన్ని
తాకట్టు పెట్టకు రంగుల నటనతో లోకాన్ని మెప్పించవచ్చుకాని
నీ మనసునను నీవు ఎప్పటికీ మెప్పించలేవు.నటనను వీడి నిజ జీవితంలో
జీవించు ఊహల్లో ఊగిసలాట జీవితం వద్దు.నిజాయితితో
అడుగులు వేయు అప్పుడు లోకం నిన్ను స్ఫూర్తిగా
స్వీకరిస్తుంది.నీలో ధైర్యం మేల్కొంటుంది.అబద్ధపు
పొగడ్తలు వద్దు అబద్ధపు అడుగులు నీపతనానికి
దారితీస్తాయి.నిజాయితీతోసాగే జీవితం బాటలో ముళ్ళున్న
వెనుకకు తగ్గకు.ఎదుటి వారి మెప్పు కోసం బతుకద్దు
నీ మీద నీకు గౌరవం పెరిగేలా బతకడం నేర్చుకో.నీ మీద నీకున్న
నమ్మకమే నీ గెలుపుకు అసలైన బాట.వాస్తవానికి
దగ్గరగా జీవించు అదే నీకుగొప్ప ధైర్యం.నీ ఆత్మవిశ్వాసమే
నీఅసలైన సైన్యం.నీ ఆత్మవిశ్వాసం ముందు
అవకాశాలు తలవంచాలి ఆత్మవిశ్వాసమే నీవెన్నుముఖకావాలి.
ఎవడో వేసే ఎంగిలి మెతుకు కోసం ఎంతకాలం కుక్కలా
తోక ఆడిస్తావు.నటన అనే రొంపిలో కూరుకుపోకు
నీ అస్థిత్వాన్ని కోల్పోకు ఇతరుల చప్పట్లు
పొగడ్తలునీఆకలి తీర్చవు నీ కృషి పట్టుదల నీ నమ్మకం
నిన్ను అభివృద్ధి పథంలో నిలుపుతాయి.సత్యం నీఆయుధమైతే
భయంనీధరిచేరదు నిజాయితీ నీరక్తమైతే
ఆత్మవిశ్వాసం నీబానిసైతది.ఎదురు దెబ్బలుతిన్న
తలెత్తుక తిరుగు రాజీపడని బతికే అసలైన
గెలుపుకు చిరునామ.రాజీపడి బతికే బతుకు
కంటే నిజాయితీగా చచ్చే మరణమే మేలు
నిజాయితీయే ఉత్తమ ధర్మం ఓ మనిషి నటన మానుకో
నిజాయితీని ఏలుకో

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు**
**తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**కరీంనగర్**

## ఉంగరానిగుండ్ల సర్పంచ్ శాంతమ్మ మృతి పట్ల కోట్ల సుజాతమ్మ సంతాపం



**పల్లె వెలుగు -డోన్**

డోన్ మండలం ఉంగరానిగుండ్ల గ్రామ సర్పంచ్ చిన్నమద్ది వారి అమ్మ శాంతమ్మ బుధవారం మరణించడం పట్ల డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శాంతమ్మ మరణం ఆ గ్రామానికి మరియు వారి కుటుంబానికి తీరని లోటని ఆమె పేర్కొన్నారు. శాంతమ్మ మరణవార్త తెలిసిన వెంటనే కోట్ల సుజాతమ్మ ఉంగరానిగుండ్ల గ్రామంలోని వారి నివాసానికి చేరుకున్నారు. సర్పంచ్ పార్థివ దేహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శాంతమ్మ కుటుంబ సభ్యులను సుజాతమ్మ పరామర్శించారు. వారిని ఓదార్చుతూ, పుత్రశోకంలో ఉన్న కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.?

## ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 8:**

బండి ఆత్మకూరు మండలంలో జనాభా లెక్కలు 2027 లో భాగంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ పద్మావతమ్మ బుధవారం తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను మూడు బ్యాచులుగా విభజించి మండే ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు మొదటి బ్యాచ్ కీ, 15 నుండి 17వ తేదీ వరకు రెండవ బ్యాచ్ కి, 21 నుండి 23వ తేదీ వరకు మూడవ బ్యాచ్ కు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో 92 మంది ఎన్యుమరేటర్లు, 16 మంది సూపర్వైజర్లు పాల్గొంటారని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమానికి ఇద్దరు ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొని శిక్షణ అందిస్తారని పేర్కొన్నారు. తమకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు శిక్షణలో పాల్గొనాలని తహసిల్దార్ మరియు చార్జి సెన్సస్ ఆఫీసర్ పద్మావతమ్మ ఆదేశించారు.

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ





**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని1,2 వార్డులలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. బుధవారం రూ.10 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ పనులను టీడీపీ సీనియర్ నేత, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పని చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం

**మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**

**రామచంద్రాపురం, ఏప్రిల్ 8 పల్లె వెలుగు**



తెలంగాణ రైసింగ్ 2045 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ, ఇక్రిశాట్ సంయుక్తంగా కొడంగల్ నియోజకవర్గ రైతులకు సాయిల్ హెల్త్ వలంటీర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని ఎనిమిది మండలాలకు ప్రాయిల్ హెల్త్ వలంటీర్లుగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

## ర్యాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల నష్టపోయిన రైతులు పట్ల పోలీసుల వైఖరి మారాలి

- రైతులు శాంతియుతంగా చేస్తున్న ఆందోళనకు పోలీసులు సహకరించాలి.
- దేశానికి అన్నం పెట్టే రైతు కన్నా!
- రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం మెప్పు పోలీసులకు ముఖ్యమా?.
- పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన రైతుల కోసం న్యాయం జరగడం కోసం పోరాటం చేస్తాం.

**పల్లె వెలుగు కొలిమిగుండ్ల.**

కొలిమిగుండ్ల మండలంలోని కలవటాల దగ్గర ఉన్న ర్యాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల గత 5 సంవత్సరాలుగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ శాంతియుతంగా చేస్తున్న ఆందోళనకు ప్రజాశాంతి భద్రతలను ఎన్నడూ లేనివిధంగా ఉన్నపలంగా 30 ఆక్ట్ అమలు చేస్తున్నామని పోలీసులు ప్రకటించడం దుర్మార్గమని, ఆ ప్రాంత రైతుల పట్ల పోలీసుల వైఖరి మారాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

కొలిమిగుండ్ల మండలంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల 18 గ్రామాల రైతులు తమ సాగుభూములను ర్యాంకు సిమెంట్ పరిశ్రమలకు ఇచ్చి భూములను కోల్పోవడం జరిగిందని రైతులు భూములు ఇచ్చే ముందు వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నేటి వరకు ఆ హామీలను ఫ్యాక్టరీ యాజమాన్యం తుంగలో తొక్కిందని ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల మామిడి, చినీ, సపోటా వివిధ రకాల పండ్ల తోటలు దిగుబడి రాక తమ పండిన పంటలను పొలాలో నే వదిలివేయడం జరుగుతుందని ఆవేదతో అన్నారు.ఐ స్థానిక మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారంలోకి రాక మునుపే ఆ ప్రాంత రైతులను ఆదుకోవాలని అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు న్యాయం జరుగుతుంది అనే ఆశ ఉందని వారు అన్నారు. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల నష్టపోయిన రైతులకు అండగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చలు జరిపిన



ఫలితం లేకపోవడంతో సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శాంతియుతంగా ఆందోళన జరుపుదామంటే ఈ విధంగా నిర్బంధాలను అప్పటికప్పుడు సృష్టించడం. రైతులకు భయం భ్రాంతులకు గురిచేయడం పోలీసులకు తగదని, ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఆందోళన చేయడం తత్యమని పై నాయకులు తెలిపారు.

# దళితుడి భూమి పై కన్నేసిన రెడ్లు





**కొలిమిగుండ్ల పల్లె వెలుగు న్యూస్ రిపోర్టర్:-**

నంద్యాల జిల్లా, బనగానపల్లె డివిజన్ కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని పెట్నికోట గ్రామ పంచాయతీకి చెందిన మాదిగ కులస్తురాలైన పంపు చిట్టెమ్మ భర్త కంబయ్య గారికి 2013 సంవత్సరములో 7 వ విడత లో భాగంగా, భూ పంపిణీ కార్యక్రమంలో అప్పటి ప్రభుత్వం వారు మాదిగ చిట్టెమ్మ పేరు మీద సర్వే నెంబర్ 825/8 లో 1.50 ఎకరాల భూ పంపిణీ చేయడం జరిగింది. కానీ 2016లో రెడ్డి కులస్తులు దౌర్జన్యంగా, మా అనుమతి లేకుండా కాశిరెడ్డి నాయన గుడి నిర్మించారు, అప్పుడు గుడి నిర్మాణాన్ని ఆపి పోలీస్ వారికి కంప్లేట్ చేయగా సివిల్ పంచాయతీలు మేము చేయము అని చెప్పారు, కానీ అప్పటి ఎమ్మార్వో గారు, పెద్దమనుషుల సమక్షంలో గుడి నిర్మాణం కొరకు అడగగా మేము సానుకూలంగా స్పందించి నిర్మాణం కొరకు అనుమతిచ్చినాము, కానీ మరలా కొంత మంది రెడ్లు ఇప్పుడు నా అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టడానికి గుంతలు,పునాదులు తవ్వి మా భూమి కబ్జా చేయాలని చూస్తున్నారు, ఏమి రెడ్డి మా భూమిలో మీరెందుకు అక్రమంగా ప్రవేశించి జె.సి.బి ల తోటి గుంతలు తవ్వుతున్నారు అని అడిగగా కులం పేరుతో దూషిస్తూ.. బెదిరింపులకు గురిచేస్తున్నారు అని పంపు చిట్టెమ్మ కుమారుడు పంపు మధు వాపోతున్నాడు, దీనిపై అధికారులు స్పందించి దళితులకు న్యాయం చేయవలసిందిగా బాధిత కుటుంబం వేడుకుంటుంది.

## రాధాకృష్ణపై ఖాకీ నిఘా: కర్నూలులో ఫిర్యాదు చేసిన కాటసాని





- వైఎస్సార్‌సీపీ మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకోం
- మహిళలను కించపరిచేలా 'వీకెండ్ కామెంట్'.. ఆర్కేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- పరువునష్టం, విద్వేషపూరిత ప్రసారాలపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణపై కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఫిర్యాదు చేశారు. గత కొద్దికాలంగా జర్నలిజం ముసుగులో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని, ముఖ్యంగా మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ప్రసారాలు చేస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధ్యతారాహిత్యం.. బరితెగింపు! ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. "ఈ నెల 4వ తేదీన ఏబీఎన్ ఛానల్‌లో ప్రసారమైన 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కార్యక్రమం అత్యంత జుగుప్సాకరంగా ఉంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్మడమే లక్ష్యంగా ఆర్కే అసత్య ఆరోపణలు చేశారు. ఇది బాధ్యతాయుతమైన జర్నలిజం కాదు, పక్కా పథకం ప్రకారం చేస్తున్న దుష్ప్రచారం" అని ధ్వజమెత్తారు. మహిళల గౌరవానికి భంగం ఆర్కే తన వ్యాఖ్యల ద్వారా సామాజికంగా అశాంతిని రేకెత్తించడమే కాకుండా, మహిళలను అత్యంత అవమానకర రీతిలో చూపించారని కాటసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో మహిళలకు ఉన్న కనీస గౌరవాన్ని కూడా పరిగణనలోకి తీసుకోకుండా, రేటింగ్‌ల కోసం దిగజారి ప్రసారాలు చేయడం చట్టరీత్యా నేరమని ఆయన స్పష్టం చేశారు. వీరు నేరస్తులు.. కఠిన చర్యలు తీసుకోవాల్సిందే ఈ అసత్య కంటెంట్‌ను రూపొందించిన వేమూరి రాధాకృష్ణతో పాటు, దానికి సహకరించిన యాంకర్, ఎడిటర్, మరియు మేనేజ్‌మెంట్‌పై వెంటనే ఎఫ్.ఐ.ఆర్ (ఖీ×=) నమోదు చేయాలని పోలీసులను కోరారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ మరియు యూట్యూబ్ నుండి ఆ అభ్యంతరకర వీడియోలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయపరంగా మరిన్ని చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ మహిళా నేతలు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అందరూ ఏకగ్రీవంగా ఆర్కే తీరును ఖండిస్తూ, పత్రికా స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్న వారిపై చట్టం తన పని తాను చేయాలని నినదించారు.

# న్యూ బోయిగూడలో ఆక్రమణ తొలగింపు



- దారిని క్లియర్ చేసిన హైడ్రా
- రోడ్డుమీద నిర్మాణం కూల్చివేత
- 20 అడుగుల రహదారి మళ్లీ అందుబాటులోకి
- స్థానికుల ఫిర్యాదుకు వెంటనే స్పందన

**సికింద్రాబాద్, ఏప్రిల్ 08 (శ్రీకర ఉదయం):**

బన్సీలాల్‌పేట గ్రామంలోని న్యూ బోయిగూడలో రహదారిని ఆక్రమిస్తూ నిర్మిస్తున్న ఇంటిని హైడ్రా అధికారులు తొలగించి స్థానికులకు దారి సుగమం చేశారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నారు. దీంతో రహదారి పూర్తిగా క్లియర్ అవడంతో స్థానికులు ఊరట పొందారు. స్థానికుల సమాచారం ప్రకారం 20 అడుగుల రహదారిని సుమారు 10 అడుగుల మేర ఆక్రమించి కింద షాపు, పైభాగంలో నివాసం ఉండేలా ఇంటి నిర్మాణం చేపట్టారు. గతంలో చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న వ్యక్తి ఇప్పుడు రహదారిని మూసివేసేలా నిర్మాణం చేపట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని స్థానికులు తెలిపారు. ఈ విషయంపై ముందుగా జీహెచ్ఎంసీకి కూడా ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు పేర్కొన్నారు. దీంతో హైడ్రాను ఆశ్రయించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రహదారి ఆక్రమణ కారణంగా వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడి, వెనుక ఇళ్లకు వెళ్లే మార్గం లేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా అధికారులు సంబంధిత శాఖలతో కలిసి పరిశీలించి ఆ ప్రదేశం రహదారిగా నిర్ధారించారు. ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగుతున్నట్లు గుర్తించారు. వెంటనే నిర్మాణ దశలో ఉన్న ఇంటిని బుధవారం కూల్చివేశారు. ఆక్రమణ తొలగింపుతో 20 అడుగుల రహదారి పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం వాహనాల రాకపోకలు సజావుగా సాగుతున్నాయని స్థానికులు తెలిపారు. దీర్ఘకాలంగా ఎదురైన సమస్యకు పరిష్కారం లభించడంతో ఆనందం వ్యక్తం చేశారు. హైడ్రాకు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగించాలని కోరారు.ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా అధికారులు సంబంధిత శాఖలతో కలిసి పరిశీలించి ఆ ప్రదేశం రహదారిగా నిర్ధారించారు. ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగుతున్నట్లు గుర్తించారు. వెంటనే నిర్మాణ దశలో ఉన్న ఇంటిని బుధవారం కూల్చివేశారు. ఆక్రమణ తొలగింపుతో 20 అడుగుల రహదారి పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం వాహనాల రాకపోకలు సజావుగా సాగుతున్నాయని స్థానికులు తెలిపారు. దీర్ఘకాలంగా ఎదురైన సమస్యకు పరిష్కారం లభించడంతో ఆనందం వ్యక్తం చేశారు. హైడ్రాకు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగించాలని కోరారు.ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా అధికారులు సంబంధిత శాఖలతో కలిసి పరిశీలించి ఆ ప్రదేశం రహదారిగా నిర్ధారించారు. ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగుతున్నట్లు గుర్తించారు. వెంటనే నిర్మాణ దశలో ఉన్న ఇంటిని బుధవారం కూల్చివేశారు. ఆక్రమణ తొలగింపుతో 20 అడుగుల రహదారి పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం వాహనాల రాకపోకలు సజావుగా సాగుతున్నాయని స్థానికులు తెలిపారు. దీర్ఘకాలంగా ఎదురైన సమస్యకు పరిష్కారం లభించడంతో ఆనందం వ్యక్తం చేశారు. హైడ్రాకు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగించాలని కోరారు.ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా అధికారులు సంబంధిత శాఖలతో కలిసి పరిశీలించి ఆ ప్రదేశం రహదారిగా నిర్ధారించారు. ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగుతున్నట్లు గుర్తించారు. వెంటనే నిర్మాణ దశలో ఉన్న ఇంటిని బుధవారం కూల్చివేశారు. ఆక్రమణ తొలగింపుతో 20 అడుగుల రహదారి పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం వాహనాల రాకపోకలు సజావుగా సాగుతున్నాయని స్థానికులు తెలిపారు. దీర్ఘకాలంగా ఎదురైన సమస్యకు పరిష్కారం లభించడంతో ఆనందం వ్యక్తం చేశారు. హైడ్రాకు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగించాలని కోరారు.

# సూర్యనారాయణ స్వామి ఆలయంలో వైభవంగా 'షణ్ముఖ' అభిషేకాలు





- షష్ఠి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు
- సర్ప సూక్త సహిత పంచామృత అభిషేకాలు, కందుల హారతులు
- భారీగా తరలివచ్చిన భక్తులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

స్థానిక శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో బుధవారం షష్ఠి తిథిని పురస్కరించుకుని శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అవధూత దత్త పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఆధ్యాత్మిక శోభ: షష్ఠి సందర్భంగా ఆలయంలో వేకువజాము నుంచే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సుబ్రహ్మణ్య స్వామి వారికి సర్ప సూక్త పఠనం చేస్తూ, అత్యంత భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రీతిపాత్రమైన కందుల హారతులను సమర్పించారు. విశేషంగా అలంకరించబడిన స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు వేకువజాము నుంచే క్యూ లైన్లలో వేచి ఉన్నారు. తీర్థ ప్రసాద వితరణ: ఈ పూజా కార్యక్రమాల్లో కర్నూలు నగర పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. పూజానంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం 'ఓం శరవణ భవ' నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రహదారుల అభివృద్ధికి చర్యలు :ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**అమీన్‌పూర్ (జిన్నారం), ఏప్రిల్ 8 : పల్లె వెలుగు**



పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను కలిపే రహదారులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేలా చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తు న్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను కలిపే రహదారులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేలా చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తు న్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ డి విజన్ పరిధిలోని సాయి అంబికా కాలనీ నుంచి ఐలాపూర్ తాండా వరకు, లాలాబాయి కాలనీ నుంచి బొల్లారం ఇండస్ట్రీయల్ ఏరియా వరకు రూ. 3.25కోట్లతో చేపట్టనున్న సీసీ, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

# ప్రతి గ్రామ పంచాయతీలో చలివేంద్రం ఏర్పాటు




**దొర్నిపాడు ఏప్రిల్ 8 పల్లె వెలుగు న్యూస్**

పంచాయతీరాజ్ శాఖ వారి ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీలో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు, మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఈవోపీఆర్డి శివప్రసాద్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉన్నందువలన ప్రజలు ఇండ్ల నుండిబయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాలి అన్నారు బాట సారులకు, ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ప్రతి గ్రామంలో చలివేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు, ఎండ వడదెబ్బకు గురి కాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు చల్లటి మజ్జిగ నీళ్లువంటివి తీసుకోవాలని ప్రజలకు వారు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాలుడి ప్రాణాలు బలిగొన్న ఈత

**సి.బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 8**



ఈత కొడదామని వెళ్లిన ఆ బాలుడు విగతజీవిగా తిరిగిరావడంతో స్థానిక సి బెళగల్ మండలం లో విషాద ఛాయలు అలముకున్నాయి.సి బెలగల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తెలుగు మధు మండలంలోని చెరువు దగ్గర ఉన్న బావిలో మునిగి గల్లంతయ్యాడు మంగళవారం సాయంత్రం ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు రంగమ్మ మద్దిలేటి వెతకగా బావి దగ్గర కుమారుని దుస్తులు కనిపించాయి సమాచారం అందుకున్న జాలరులు బావిలో గాలింపు చర్యలు చేపట్టారు మధు ఆచూకీ లభించలేదు.తిరిగి బుధవారం జాలరులు మరియు సమాచారం అందుకున్న రెస్కు టీమ్ కలిసి కలిసి గాలించి బాలుడు మృతదేహాన్ని బయటకి తీశారు.కళ్లముందే ఆడుకోవాల్సిన బిడ్డ విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి తల్లిదండ్రులుకన్నీరుమున్నీరవుతున్నారు.ఆటపాటలతో గడపాల్సిన వయసులో ఈత సరదా ఇలా ప్రాణాలు తీయడం స్థానికులను సైతం కలచివేసింది.

# నల్లమల అడవిలో కార్చిచ్చు..ఎగిసిపడుతున్న మంటలు

**మహానంది, పల్లె వెలుగు**





మహానంది సమీపంలో నల్లమల్ల అడవి ప్రాంతంలో మంటలు ఎగిసి పడుతున్నాయి. బుధవారం రాత్రి మహానంది- ఆర్ఎస్ గాజుల పల్లె రహదారిలోని దయ్యాల దిబ్బ, మోకాల తిప్ప, మోటు వద్ద మంటలు భారీగా ఎగిసిపడుతూ అడవి తగలబడిపోతుంది. ఇదివరకే అడవి ప్రాంతంలో రెండుసార్లు మంటలు చాలరేగాయని, వన్యప్రాణులకు ప్రాణాపాయం పొంచి ఉన్న అటవీశాఖ అధికారులకు పట్టదా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంటలను అదుపు చేసేందుకు అటవీశాఖ అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకున్నట్లు నంద్యాల -బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ జా పేర్కొన్నారు.

# రేవంత్ సర్కార్‌పై ప్రభుత్వ టీచర్ల కన్నెర్ర




**ఏప్రిల్ 8 పల్లె వెలుగు న్యూస్**

రేవంత్ సర్కార్‌పై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ టీచర్ల సమస్యలను పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని విమర్శించారు. గతేడాది మూల్యాంకన బకాయిలు ఇవ్వలేదని ఆగ్రహం ఎస్ఎస్‌సీ స్పాట్ మూల్యాంకనకేంద్రాల్లో ఉపాధ్యాయుల నిరసన.

రేవంత్ సర్కార్‌పై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ టీచర్ల సమస్యలను పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని విమర్శించారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని టీటీజేఏసీ, యూఎస్‌పీసీ, జేఏసీటీఓ జేఏసీ ఉపాధ్యాయులు హెచ్చరించారు. నగరంలో తార్నాక, కోఠిలోని పదో తరగతి మూల్యంకన కేంద్రాల్లో మంగళవారం ఉపాధ్యాయ సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. గతేడాది మూల్యాంకన బకాయిలు ఇప్పటి వరకు చెల్లించకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న స్పాట్ రేట్లను మరో 50శాతం పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది బకాయిలను సైతం వెంటనే చెల్లించాలని కోరారు. 2024లో చేసిన కులగణన సర్వేకు సంబంధించిన పారితోషికాన్ని ఇంకా ఇవ్వకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన పీఆర్సీ, డీఏ, ఈహెచ్ఎస్ సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో జేఏసీ పిలుపుతో హైదరాబాద్ జిల్లా నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యమిస్తామని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక సీఎం ప్రైవేట్ పాఠశాల ప్రారంభానికి హాజరై ప్రభుత్వ టీచర్లను అవమానపరచేలా వ్యాఖ్యలు చేయడం సరైందని కాదని అన్నారు. కార్పొరేట్ విద్యకు బ్రాండ్ అంబాసిడర్‌గా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించడం విచారకరమని విమర్శించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అభ్యసనా సామర్థ్యాలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయని సర్వేలలో తేటతెల్లమైందని చెప్పారు. ప్రస్తుతం ఉన్న స్పాట్ రేట్లను మరో 50శాతం పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది బకాయిలను సైతం వెంటనే చెల్లించాలని కోరారు. 2024లో చేసిన కులగణన సర్వేకు సంబంధించిన పారితోషికాన్ని ఇంకా ఇవ్వకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన పీఆర్సీ, డీఏ, ఈహెచ్ఎస్ సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో జేఏసీ పిలుపుతో హైదరాబాద్ జిల్లా నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యమిస్తామని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక సీఎం ప్రైవేట్ పాఠశాల ప్రారంభానికి హాజరై ప్రభుత్వ టీచర్లను అవమానపరచేలా వ్యాఖ్యలు చేయడం సరైందని కాదని అన్నారు. కార్పొరేట్ విద్యకు బ్రాండ్ అంబాసిడర్‌గా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించడం విచారకరమని విమర్శించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అభ్యసనా సామర్థ్యాలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయని సర్వేలలో తేటతెల్లమైందని చెప్పారు.ప్రస్తుతం ఉన్న స్పాట్ రేట్లను మరో 50శాతం పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది బకాయిలను సైతం వెంటనే చెల్లించాలని కోరారు. 2024లో చేసిన కులగణన సర్వేకు సంబంధించిన పారితోషికాన్ని ఇంకా ఇవ్వకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన పీఆర్సీ, డీఏ, ఈహెచ్ఎస్ సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో జేఏసీ పిలుపుతో హైదరాబాద్ జిల్లా నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యమిస్తామని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక సీఎం ప్రైవేట్ పాఠశాల ప్రారంభానికి హాజరై ప్రభుత్వ టీచర్లను అవమానపరచేలా వ్యాఖ్యలు చేయడం సరైందని కాదని అన్నారు. కార్పొరేట్ విద్యకు బ్రాండ్ అంబాసిడర్‌గా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించడం విచారకరమని విమర్శించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అభ్యసనా సామర్థ్యాలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయని సర్వేలలో తేటతెల్లమైందని చెప్పారు.ప్రస్తుతం ఉన్న స్పాట్ రేట్లను మరో 50శాతం పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది బకాయిలను సైతం వెంటనే చెల్లించాలని కోరారు. 2024లో చేసిన కులగణన సర్వేకు సంబంధించిన పారితోషికాన్ని ఇంకా ఇవ్వకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన పీఆర్సీ, డీఏ, ఈహెచ్ఎస్ సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో జేఏసీ పిలుపుతో హైదరాబాద్ జిల్లా నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యమిస్తామని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక సీఎం ప్రైవేట్ పాఠశాల ప్రారంభానికి హాజరై ప్రభుత్వ టీచర్లను అవమానపరచేలా వ్యాఖ్యలు చేయడం సరైందని కాదని అన్నారు. కార్పొరేట్ విద్యకు బ్రాండ్ అంబాసిడర్‌గా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించడం విచారకరమని విమర్శించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అభ్యసనా సామర్థ్యాలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయని సర్వేలలో తేటతెల్లమైందని చెప్పారు. ఈ విషయాన్ని విస్మరించి కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే అభ్యసనా సామర్థ్యాలు లోపించాయని మాట్లాడటం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయడానికి దోహదం చేస్తాయని మండిపడ్డారు. 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని వాగ్దానం చేసి అన్యాయం చేశారని విమర్శించారు. డీఏ, ఈహెచ్ఎస్ సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో జేఏసీ పిలుపుతో హైదరాబాద్ జిల్లా నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అన్ని సంఘాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర బాధ్యులు, జిల్లా, మండల నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మూత్రం రంగుతో ఆరోగ్య సంకేతాలు

**మధుమేహంపై అపోహలు , వాస్తవాలు**

**ముదురు పసుపు రంగుకు డీహైడ్రేషన్ ప్రధాన కారణం**

**టైప్-2 డయాబెటిస్ ప్రధాన లక్షణాలపై వైద్యుల వివరణ**

**హెచ్‌బిఏ1సి పరీక్షతో చక్కెర స్థాయిల నిర్ధారణ**

**ఏప్రిల్ 8 పల్లె వెలుగు న్యూస్**

మానవ శరీరంలో తలెత్తే అంతర్గత మార్పులను గుర్తించడంలో మూత్రం రంగు ఒక సూచికగా పనిచేస్తుంది. చాలా సందర్భాల్లో మూత్రం పసుపు రంగులో రావడాన్ని చూసి అది మధుమేహం లక్షణమని భావించి చాలామంది ఆందోళన చెందుతుంటారు. అయితే మన శరీరం వైరస్‌లు లేదా బ్యాక్టీరియాలతో పోరాడుతున్నప్పుడు, లేదా ఏదైనా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు మూత్రం రంగు మారడం సహజమైన ప్రక్రియ. వాస్తవానికి మూత్రం రంగు మారడం వెనుక అనేక సాధారణ కారణాలు ఉంటాయని, ప్రతిసారి దానిని మధుమేహంతో ముడిపెట్టడం సరైనది కాదని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. శరీరంలో జరిగే ఈ మార్పులపై సరైన అవగాహన పెంచుకోవడం ద్వారా అనవసరమైన భయాందోళనలను దూరం చేసుకోవచ్చని వారు సూచిస్తున్నారు. మూత్రం పసుపు రంగులోకి మారడానికి ప్రధానంగా శరీరంలో నీటి శాతం తగ్గి డీహైడ్రేషన్ ఏర్పడటం ప్రధాన కారణం. తగినంత నీరు తాగనప్పుడు లేదా ఎండ ప్రభావం వల్ల శరీరం ద్రవాలను కోల్పోయినప్పుడు మూత్రం ముదురు రంగులో వస్తుంది. అలాగే ఇతర అనారోగ్య సమస్యల కోసం మందులు వాడుతున్నా లేదా విటమిన్ సప్లిమెంట్స్ తీసుకుంటున్నా ఈ మార్పు సంభవించే అవకాశం ఉంది. అయితే రక్తంలో చక్కెర స్థాయిలు విపరీతంగా పెరిగినప్పుడు శరీరం ఆ అదనపు చక్కెరను బయటకు పంపడానికి ప్రయత్నిస్తుంది. ఈ ప్రక్రియలో శరీరం నుండి ఎక్కువ నీరు బయటకు వెళ్లిపోవడం వల్ల కలిగే డీహైడ్రేషన్ మూత్రం రంగును ప్రభావితం చేయవచ్చని వైద్యులు వివరిస్తున్నారు. టైప్-2 డయాబెటిస్ ఉన్నవారిలో లక్షణాలు కేవలం మూత్రం రంగు మార్పుతోనే ఆగిపోవు. తరచుగా మూత్ర విసర్జనకు వెళ్లడం, విపరీతమైన దాహం వేయడం మరియు ఆహారం తీసుకున్న తర్వాత కూడా నీరసంగా అనిపించడం వంటివి దీని ప్రధాన సంకేతాలు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పదే పదే నిద్రలేచి మూత్రానికి వెళ్లడం, కారణం లేకుండానే బరువులో మార్పులు రావడం, గాయాలు త్వరగా మానకపోవడం వంటివి కనిపిస్తే అప్రమత్తం కావాలి. కంటి చూపు మసకబారడం మరియు పాదాల్లో తిమ్మిర్లు రావడం వంటి సమస్యలు ఎదురైనప్పుడు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించి అవసరమైన రక్త పరీక్షలు చేయించుకోవడం అత్యంత శ్రేయస్కరం. మధుమేహాన్ని ఖచ్చితంగా గుర్తించడానికి ప్రస్తుత కాలంలో హెచ్‌బిఏ1సి పరీక్షను అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా పరిగణిస్తారు. ఇది గత మూడు నెలల సగటు చక్కెర స్థాయిలను ఖచ్చితంగా తెలియజేస్తుంది. ఒకవేళ ఈ పరీక్షా ఫలితాల్లో రీడింగ్ 7.5 శాతం లోపు ఉంటే భయపడాల్సిన అవసరం లేదని, సరైన జీవనశైలి మార్పుల ద్వారా తిరిగి సాధారణ స్థితికి చేరుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. పాలిష్ చేసిన బియ్యం, బేకరీ వంటకాలు మరియు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటూ సమతుల్య ఆహారాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. శారీరక శ్రమను పెంచడం మరియు మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం మధుమేహ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. ముందస్తు గుర్తింపు మరియు క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ద్వారా మధుమేహాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. కుటుంబ చరిత్రలో మధుమేహం ఉన్నవారు లేదా 35 ఏళ్లు దాటిన వారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరం. ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా శక్తి స్థాయిలు కూడా స్థిరంగా ఉంటాయి. ప్రతిరోజూ తగినంత నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం వల్ల మూత్ర సంబంధిత సమస్యలను నివారించవచ్చు. ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తూ చైతన్యవంతంగా ఉండటం ద్వారా మాత్రమే దీర్ఘకాలిక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోగలమని ఆరోగ్య విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.బరువులో మార్పులు రావడం, గాయాలు త్వరగా మానకపోవడం వంటివి కనిపిస్తే అప్రమత్తం కావాలి. కంటి చూపు మసకబారడం మరియు పాదాల్లో తిమ్మిర్లు రావడం వంటి సమస్యలు ఎదురైనప్పుడు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించి అవసరమైన రక్త పరీక్షలు చేయించుకోవడం అత్యంత శ్రేయస్కరం.
